# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక


CONTACT
9948686969
9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :సోమవారం 12 మే 2025

DIGITAL EDITION


# ఆపరేషన్ సిందూర్ పై చర్చ పెట్టాలి..





ప్రజా గొంతుక డెస్క్ ఇరు దేశాలు తాజాగా కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్న నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విజ్ఞప్తి చేశారు.సమావేశాల్లో ఆపరేషన్ సింధూర్‌తోపాటు కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చ జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఆదివారం ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ లేఖ రాశారు.పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు ఏకగ్రీవంగా తీర్మానించాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్‌తోపాటు కాల్పుల విరమణ ఒప్పందంపై పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చించడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి మనమంతా ఇలా సమావేశమై నిర్ణయం తీసుకోనే అవకాశం లభిస్తోందని ఆయన చెప్పారు. తన ఈ డిమాండ్‌పై వెంటనే స్పందించి.. నిర్ణయం తీసుకుంటారని రాహుల్ గాంధీ విశ్వాసం వ్యక్తం చేశారు.

# ‘బుల్లెట్ దిగిపోద్ది..



## ‘ పాకిస్థాన్ కు ప్రధాని మోదీ సీరియస్ వార్నింగ్..

ప్రజా గొంతుక డెస్క్ పాకిస్తాన్ కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు ప్రధాని మోదీ. బుల్లెట్ దిగిపోద్ది అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పాక్ తో తీవ్ర ఉద్రిక్తతల వేళ ప్రధాని మోదీ సీరియస్ కామెంట్స్ చేశారు.అక్కడి నుంచి బుల్లెట్ వస్తే.. ఇక్కడి నుంచి బుల్లెట్లు వర్షం కురుస్తుంది అని పాక్ ను హెచ్చరించారు మోదీ.పాకిస్తాన్ కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడిన నేపథ్యంలో.. తీవ్రంగా స్పందించారు ప్రధాని మోదీ. కాల్పులను పాక్ ఆపితేనే.. భారత్ కూడా ఆపుతుందని మోదీ తేల్చి చెప్పారు. పాకిస్తాన్ దురాక్రమణకు భారత్ నుంచి ప్రతిస్పందన మరింత బలంగా ఉంటుందన్నారు.కాల్పుల విరమణ తర్వాత సరిహద్దుల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై త్రివిధ దళాలతో ప్రధాని మోదీ చర్చించారు. పాక్ రెచ్చగొట్టే చర్యలను ప్రధానికి వివరించారు త్రివిధ దళాధిపతులు. పాక్ కు ఎలాంటి కండీషన్స్ పెట్టాలన్నదానిపైనా చర్చ జరిగింది. ఈ సమావేశంలో గతంలో వచ్చిన యుద్ధాల ప్రస్తావన కూడా వచ్చినట్లు సమాచారం. ఈ సమావేశంలో త్రివిధ దళాలకు కీలక ఆదేశాలు ఇచ్చారు ప్రధాని మోదీ. ”ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. ఉగ్రవాదాన్ని భారత్ ఉపేక్షించబోదు. పాక్ దాడి చేస్తే భారత్ నుంచి ప్రతిదాడి తీవ్రంగా ఉంటుంది” అని వార్నింగ్ ఇచ్చారు ప్రధాని మోదీ.



# హైదరాబాద్ మెట్రో కి అరుదైన గౌరవం

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ మెట్రో కు అరుదైన గౌరవం, మంచి గుర్తింపు లభించింది. ప్రఖ్యాత హార్వార్డ్ విశ్వవిద్యాలయం ఈ ప్రాజెక్ట్ పై ప్రత్యేకంగా కేస్ స్టడీ నిర్వహించి..హార్వర్డ్ బిజినెస్ రివ్యూలో ప్రచురించింది. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత విజయవంతమైన పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ మెట్రో ప్రాజెక్ట్ లో ఇది ఒకటిగా గుర్తించింది. దీంతో హైదరాబాద్ మెట్రో రైలు ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. ఈ మెట్రో రైలు ప్రాజెక్ట్ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ నేపథ్యంలో మొదట ఎన్నో అడ్డంకులు ఎదుర్కొందని హార్వార్డ్ తెలిపింది.


# మురళీనాయక్ కుటుంబానికి ఏపీ ప్రభుత్వం సహాయం...

ప్రజా గొంతుక డెస్క్ శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండాలో జవాన్ మురళీనాయక్పార్థిక కాయాన్ని మంత్రి నారాలోకేశ్సందర్శించారు. అగ్నివీర్మురళీనాయక్,పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు.అతని కుటుంబానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలబడతాయన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు .. ఆ కుటుంబానికి ఏపీ ప్రభుత్వం నుంచి రూ.50 లక్షలు, ఐదెకరాల భూమిని అందజేస్తామని ప్రకటించారు. ఇంటికోసం 300 గజాలు అందజేస్తామన్నారు.కుటుంబంలో పెద్ద అయిన తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని అన్నారు. మురళీ నాయక్మెమోరియల్కూడా నిర్మిస్తామని ఆయన ప్రకటించారు. జిల్లా కేంద్రంలో కాంస్య విగ్రహం కూడా నిర్మిస్తామని ప్రకటించారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.



# బలితీసుకున్న బియ్యం డబ్బా..





ప్రజా గొంతుక డెస్క్ తోటి చిన్నారులతో సరదాగా ఆడుకుంటున్న ఓ బాలుడ్ని బియ్యం డబ్బా బలి తీసుకుంది. తమ బిడ్డ ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో తల్లి దండ్రులు విలవిల్లాడిపోయారు.చుట్టూ వెతికారు.. కానీ ఎక్కడా ఆ బాలుడు కనిపించలేదు. చివరికి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చారు. ఈ క్రమంలో వెతుకుతూనే ఉన్న సమయంలో తమ బిడ్డ బియ్యం డబ్బాలో విగతజీవిగా పడిఉండటంతో ఒక్కసారిగా తల్లడిల్లిపోయారు

# 100 మందికి పైగా ఉగ్రవాదులను లేపేశాం..

ప్రజా గొంతుక డెస్క్ ఆపరేషన్ సిందూర్ గురించి త్రివిధ దళాల అధిపతులు మీడియాతో మాట్లాడారు. “ పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వాళ్ల కుటుంబ సభ్యుల ఆవేదనను దేశం మొత్తం చూసింది.అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీ లాంటి వాళ్లకి శిక్షణ ఇచ్చిన ప్రాంతాలపై దాడులు చేశాం. ఉగ్రవాదం అంతానికే ఆపరేషన్ సిందూర్ చేపట్టాం. 9 ఉగ్రస్థావరాలను నేలమట్టం చేశాం. ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయారు. దాడుల భయంతో ఉగ్రశిబిరాలు ఖాళీ అవుతున్నాయి.మేము ఉగ్రవాద స్థావాలపై మాత్రమే దాడులు చేశాం. సరిహద్దుకు దగ్గర మురిద్కేలో ఉన్న ఉగ్రవాద శిక్షణ శిబిరంపై తొలిదాడి చేశాం. లక్ష్యాలను పక్కాగా ప్లాన్ చేసి దాడులు చేశాం. పాకిస్థాన్ మాత్రం సామాన్యులు, ప్రార్థన స్థలాలు, పాఠశాలలను టార్గెట్ చేసింది. ఎల్ఓసి దగ్గర ప్రతి నిబంధనను పాకిస్థాన్ ఉల్లంఘించిందని” త్రివిధ దళాల అధిపతులు తెలిపారు.





## కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు ఇంకెప్పుడు పూర్తి చేస్తారు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం భద్రాచలం రోడ్డు ( కొత్తగూడెం) రైల్వే స్టేషన్ పనులు పూర్తి చేయడంలో జరుగుతున్న జాప్యంపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఈ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. అనుకున్న సమయంలో పనులు జరగకపోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని రైల్వే ఉన్నతాధికారులకు ఫోన్ చేసి.వారి దృష్టికి తీసుకెళ్లారు. కాంట్రాక్టర్ తో మాట్లాడి.పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయని ప్రశ్నించారు. ఇకనైనా.. త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఎంపీ వెంట మాజీ జడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, ఊకంటి గోపాల్ రావు, మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వీర జవాన్ మురళి నాయక్, మృతదేహానికి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఘన నివాళి



ప్రజా గొంతుక డెస్క్ ( మే 11 ):జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లో పోరాడుతూ వీరమరణం పొందాడు ఏపీ జవాన్ మురళీ నాయక్. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన అతను జమ్మూక శ్మీర్‌లోని ఎల్‌ఓసీ వద్ద పాకిస్థాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఆదివారం (మే11) మురళీ నాయక్ స్వగ్రామంలో ఈ వీర జవాన్ అంత్యక్రియలు జరగనున్నాయి. జవాన్ వీర మరణం పట్ల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాం తి వ్యక్తం చేశారు. మురళీ నాయక్ కుటుంబానికి ప్రగా ఢ సాను భూతి తెలిపారు. అలాగే ప్రభుత్వం తరపున మంత్రి సవిత చేతుల మీదుగా రూ. 5 లక్షలు ఆర్థిక సాయంఅందజేశారు. తాజాగా మురళీ నాయక్ కుటుంబానికి నందమూరి బాలకృష్ణ ఆర్థిక సాయం ప్రకటించారు. మురళీ నాయక్ కుటుంబానికి అండగా ఉండేందుకు తన వంతుగా ఒక నెల జీతాన్ని ఇస్తున్నట్లు నందమూరి బాలకృష్ణ ప్రకటించారు. రేపు ఉదయం బాలకృష్ణ మురళీ నాయక్ స్వగ్రామం కల్లితండాకు బాలయ్య వెళ్లనున్నారు. జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఈ ఆర్థిక సాయాన్ని వారికి అందజేయ నున్నారు.మురళీ నాయక్ అంత్యక్రియ ల్లో పవన్ కల్యాణ్..బాలకృష్ణతో పాటు ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు జవాన్లకు సంఘీభావంగా తన ఒక నెల జీతం రూ.2.17 లక్షలను నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. మరోవైపు మురళీ నాయక్ పార్థివ దేహాన్ని శనివారం స్వగ్రామానికి తీసుకువచ్చారు. బెంగళూరు ఎయిర్ పోర్ట్ నుంచి కల్లితండాకు తీసుకు వస్తున్న సమయంలో జై జవాన్ జై జవాన్ అంటూ రోడ్డు పొడవునా జనం నివాళులు అర్పించారు. ఆదివారం మురళీ నాయక్ అంత్యక్రియలను అధికారిక లాంఛనా లతో నిర్వహించ నున్నారు. కాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మురళీ నాయక్ అంత్య క్రియ ల్లోపాల్గొ ననున్నారు. ఇప్పటికే ఆయన కల్లితండాకు చేరుకుని జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. వారికి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు.



## మృతురాలు కుటుంబసభ్యులను పరామర్శించిన...

### - జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 11 (ప్రజా గొంతుక ):గద్వాల జిల్లా మండలం పూడూరు గ్రామ మాజీ సర్పంచ్,బిసి సంఘం రాష్ట్ర నాయకులు అచ్చన్న గౌడ్ సతీమణి మృతి చెందిన విషయం ఎర్రవల్లి మండలం తిమ్మాపూర్ గ్రామానికి ముల్కలపల్లి వెంకటపతి నాయుడు చిన్నాన్న మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మృతులకు పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## గద్వాల మండలంలోని లత్తిపురం గ్రామంలో...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 11 (ప్రజా గొంతుక ):రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి వారికి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, అదేవిధంగా తూకంలో తరుగులు ఎక్కువ తీస్తున్నారని అవకత అవకలు జరగకుండా చూడాలని, జోగులాంబ జిల్లాలో ప్రతి ఐకేపి సెంటర్లలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు గోనసంచులు పురి కోసలు మరియు రవాణా సౌకర్యాలు మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది.ఈ విషయాన్ని రైతులకు తెలియజేయడం జరిగింది.అదేవిధంగా ఐకేపి సెంటర్లలో రైతులకు ఎండ తీవ్రతను తట్టుకోవడానికి టెంటు,మజ్జిగ, చల్ల నీళ్లు ఇవ్వాలని ఐకేపి సెంటర్ వాళ్లని కోరినారు.. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అక్కల రమ సాయిబాబ,జిల్లాకార్యదర్శి స్వప్న, మాజీ మండల అధ్యక్షుడు బాలేశ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరేష్ గౌడ్,రామకృష్ణ,రైతులు మదు రెడ్డి,శేఖర్,బద్రి,అశోక్ రెడ్డి లత్తిపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.



## భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన...

### -గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 11 (ప్రజా గొంతుక): గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం పూడూరుగ్రామానికి చెందిన అచ్చన్న గౌడ్ సతీమణి అలివేలమ్మ అనారోగ్యంతో మృతిచెందారు.వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి,ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట,శ్రీ రాములు,గోవర్ధన్,పూడూరు అంజి,చాకలి శ్రీనివాసులు,మాధవ్ రెడ్డి,కామేష్ మరియు తదితరులు ఉన్నారు.



## ఘనంగా కొనపూరి రాములు వర్ధంతి ..

భువనగిరి మే 11 ప్రజా గొంతుక ప్రతినిధి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెంలో ఉద్యమకారుడు టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కీర్తిశేషులు మాజీ మావోయిస్టు కొనపురి రాములు 11 వర్ధంతి కార్యక్రమాన్ని రాములు స్వగ్రామం దాసిరెడ్డిగూడెంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బోనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కోనపురి రాములు టిఆర్ఎస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించార ని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రాములు సతీమణి కొనపురి కవిత. క్యామ మల్లేశం రామకృష్ణారెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి మాజీ జడ్పిటిసి ఉద్యమకారుడు.మొగుల్ల శ్రీనివాస్. సాంబశివుడి కూతురు స్వర్ణలత ముద్దసాని కిరణ్ రెడ్డి ఆంధ్రప్రభ రిపోర్టర్ పడమటి దామోదర్ రెడ్డి పడమటి మమతా కొమురెల్లి సంజీవరెడ్డి దేగల పాండు తదితరులు పాల్గొన్నారు.



## జోగులాంబ గద్వాల జిల్లా లో వడ్లను వెంటనే కొనాలి

### ఃబీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు యస్.రామచంద్రారెడ్డి,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 11 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం వేణి సోంపురం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలోవడ్ల కేంద్రాలను విజిట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి విచ్చేసిన బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు యస్. రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వడ్లను 40 రోజులు కావస్తున్న ఏ అధికారి కూడా పట్టించు కోకుండా నిర్లక్ష్యం చేస్తూ మ్యాచర్ వేసిన 20 రోజులకు కూడా టోకెన్లు ఇవ్వలేదు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెప్పి పాలన సాగిస్తున్నది కనీసం గోనె సంచులు కూడా ఇవ్వలేని ప్రభుత్వం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 500 బోనస్ ఇస్తామని ఇంతవరకు రాష్ట్రంలో సింహం భాగం ఇవ్వలేదు వేణు సోంపురం ప్రజలు అయిజ మండలంలోని ఎక్కువగా వడ్లను పండిస్తున్న గ్రామం కానీ ఇక్కడ ఏ అధికారి వచ్చి ప్రజా నాయకుడు కానీ వచ్చి సెంటర్ ను ఏర్పాటు చేయలేదు మరియు రాష్ట్రంలో గతంలో ప్రతి గ్రామానికి ఏర్పాటుచేసిన రైతు వేదిక కూడా ఈ గ్రామానికి కేటాయించలేదు అన్నారు.

## తోపుడు బండి, వీల్ చైర్ అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్




(ప్రజా గొంతుక):కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకకురాలు ఆలేఖ్య ఆధ్వర్యంలో కందుకూరి రేఖకు తోపుడు బండి, వికలాంగుడు బాల్ రెడ్డి కి వీల్ చైర్ మాజీ ఎమ్మెల్యే గ చేతులమీదిగా అందజేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...మానవత దృక్పథంతో సమాజ సేవ చేసే అదృష్టం కొంతమందికే దక్కుతుందన్నారు.హోప్ ఆఫ్ హంగర్ వ్యవస్థాపకురాలు ఆలేఖ్య నియోజకవర్గంలో విద్యార్థులకు, వృద్దులకు, వికలాంగులకు, దివ్యాంగులకు ఆర్థిక సహాయం చేస్తూ పేదలకు చేయూతగా నిలుస్తుంది అన్నారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తూ పేదప్రజలకు అండగా నిలువాలని వ్యవస్థాపకురాలు ఆలేఖ్య,భర్త రవికుమార్,తండ్రి వెంకటేశ్వర్ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హద్దులు లేని త్యాగానికి ప్రతిరూపం అమ్మ...

అడుగులు వేయించి.. మాటలు నేర్పించి.. నేటి మన జీవితానికి తొలి గురువు.. నిర్వచనం లేని ప్రేమకు రూపం.. హద్దుల్లేని త్యాగానికి ప్రతిరూపం అమ్మా.. మాతృమూర్తులు అందరికీమాతృ దినోత్సవ శుభాకాంక్షలు...



మీ.. జర్నలిస్టు
బంట్రోతు
రామాంజనేయులు.

జోగులాంబ గద్వాల
జిల్లా ప్రతినిధి మే 11

# మేలో వికసించే మే పుష్పం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కేవలం మే నెలలో మాత్రమే పుష్పించే ఈ పుష్పాన్ని 'మే పుష్పం' అని పిలుస్తారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ముత్యాలమ్మ గుడి వీధిలో గల భద్రాచలం డిపో కండక్టర్.సీనియర్ రిపోర్టర్ సాయిల వేంకటేశ్వర రావు ఇంట్లో ఈ పువ్వు వికసించింది.నీటితో పని లేదని ఆయన చెప్పారు. ఈ పువ్వులు ఆకర్షణీయంగా ఉంటాయని పేర్కొన్నారు. చూడ్డానికి ఎర్రని బంతిలా, ఆకట్టుకొనేలా ఉంటుంది. దినినే స్థానికంగా భారతదేశంలో మే పుష్పం అంటారు. ఎండలు విపరీతంగా ఉన్నప్పుడు అంటే ఏప్రిల్, మే నెలల్లో పూస్తుంది కనుకనే దీనిని మే పువ్వు అంటారు.ఇది లిల్లీ జాతికి చెందిన దుంప రకం మొక్క. ఒక్క సారి నేలలో పాతితే అది చనిపోవడం అంటూ ఉండదు. నెమ్మదిగా పిలకలు వేస్తూ విస్తరిస్తూనే ఉంటుంది. ఎంత వేడిగా ఉంటే అంతగా ఇది పూలతో వికసిస్తుంది.మొగ్గ పువ్వుగా విచ్చుకోవడానికి సుమారు ఇరవై రోజులు పడుతుంది. ఒకటిన్నర నుంచి రెండడుగుల ఎత్తు ఉండే ఈ మొక్క తక్కిన కాలం అంతా పచ్చని వెడల్పాటి ఆకులతో అలరిస్తుంది.అందుకే దీనిని ల్యాండ్ స్కేపుల్లో అంచులకు వాడతారు. దీనిని బొకేల్లో వాడరు. కానీ కట్ ఫ్లవర్ మాదిరిగా ఫ్లవర్ వాజ్ లో పెట్టుకోవడానికి చాలా బాగుంటుంది. కాకపోతే ఒక దుంపకి ఒక పువ్వే పూస్తుంది.ఎక్కువ పూలు కావాలంటే అన్ని దుంపలు నాటుకోవాల్సిందే. దీనికుండే మరో ప్రత్యేకత మన ఇంట్లో దుంపలు ఎంత పాతవయితే పువ్వు పరిమాణం పెరుగుతూ వస్తుంది.అంటే మొదటి ఏడాది చిన్న బంతిలా పూస్తే రెండు మూడేళ్ల తర్వాత పెద్ద పెద్ద పూలతో వికసిస్తుంది. ఏటికేడాది దీని పరిమాణం పెరుగుతుంది. ఇసుక నేలల్లో బాగా పెరుగుతుంది.రోజులో ఎండ నాలుగు గంటలు పాటు ఉండాలి. కట్ ఫ్లవర్ గా అలంకరించుకొంటే పొడవాటి ఫ్లవర్ వాజులని వాడాలి. అని ఆయన తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచేపల్లి కోటేశ్వరరావు కృష్ణవేణి దంపతుల కుమారుడు ప్రదీప్ కరుణ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు కృష్ణాపురం మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ధారా బాలరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర్ రెడ్డి మండల బీసీల అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పోచేపల్లి సురేష్ గ్రామ శాఖ అధ్యక్షులు పోచపల్లి శంకర్ కొత్తపల్లి నరసింహారావు బాలాజీ తదితరులు



## క్రీడలు శారీర వికాసానికి దోహదపడుతాయి

### బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోనీ వివేకానంద కళాశాల క్రీడా ప్రాంగణంలో శివాజీ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డబల్ వికెట్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో భాగంగా నిర్వాహకులకు బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ముదిరాజ్ 5000/-రూపాయలు ద్వితీయ బహుమతిగా అందించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు ప్రతి ఒక్కరి కి అవసరమని అన్నారు. క్రీడారంగంలో రానించిన వారు చాలామంది ఉన్నత స్థానంలో ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,చంద్రలింగం, నిర్వాహకులు గుడాల రమేష్,,రవి, సిహెచ్ తిరుపతి,మండల ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్,మండల ఉపాధ్యక్షులు కొండ ఆంజనేయులు,కుమ్మరి స్వామి, మురళి,ప్రశాంత్,శివ,సంతోష్, బాలు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## ఘన నివాళులర్పించిన డాక్టర్ కోటా రాంబాబు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

బోనకల్ మండలం రాయన్నపేట గ్రామంలో కీ.శే తూము ప్రకాశరావు సతీమణి గ్రామ మాజీ సర్పంచ్ తూము సుశీల ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశదిన కర్మకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకోని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.రాంబాబు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, యోహాను, సతీష్ తదితరులు ఉన్నారు.



## పిపల్ పహాడ్ జిగుట నుండి ఎనగండి తండా వరకు లింక్ రోడ్డుఎస్టీమెషిన్కొరకుపరిశీలించిన

,ప్రజా గొంతుక న్యూస్/చ్నీటుప్పల్

చౌటుప్పల్ మండల నాయకులు అర్ద వెంకట్ రెడ్డి ,ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరంటోతు శంకర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు కరంటోతు రాజు నాయక్,మాజీ ఉప సర్పంచ్ పానుగోతు లచ్చు నాయక్ ఎస్టీ సెల్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు ఆంగోతు శ్రీనివాస్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ వార్డు సభ్యులు కరంటోతు నీలు నాయక్,చందు నాయక్,లాలు నాయక్ , కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవ సదనము నందు అన్న వితరణ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

నందిగామ వాస్తవ్యులు టి.నరేంద్ర పద్మావతి దంపతుల కుమార్తె డాక్టర్ టి సాయి మాన్విత పుట్టినరోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవా సదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు. డాక్టర్ టి సాయి మన్విత మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు మీరు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ మరియు మీరు అనుకున్న ప్రతి గోల్స్ ని అచీవ్ చేయాలని ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లల తరఫున దేవుని ప్రార్థిస్తున్నాము ఉషారాణి మేడం ప్రోత్సాహంతో టి నరేంద్ర పద్మవతి సాయి మన్విత పుట్టినరోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లల తో పంచుకోవాలని వారికి అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము మధిర 8328226423 9000328300.



## సూర్యాపేటలో నకిలీ డాక్టర్లు, అనుమతి లేకుండా నడుస్తున్న ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలి

డిఎంహెచ్వో ను సస్పెండ్ చేసి, సమగ్ర విచారణ జరపాలి

తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-



పేద ప్రజల ఆరోగ్యం, నకిలీ డాక్టర్లు, ప్రభుత్వ వైఖరిపై చర్చించేందుకు తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహర్షి డిగ్రీ కళాశాలలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సూర్యాపేటలో అనుమతులు లేకుండా, అర్హతలేమితో ప్రయివేటు హాస్పిటల్స్, స్కాన్ సెంటర్లు నడుస్తున్నాయి. తెలంగాణ మెడికల్ కౌన్సిల్,సూర్యాపేట ఐఎంఏ ఇటీవల చేసిన తనిఖీల్లో ఈ విషయం వెలుగులోకి వచ్చినప్పటికీ, జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారు" అని ఆరోపించారు.ఈ నెల 2వ తేదీన కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి, అనుమతి లేని ఆసుపత్రులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అయితే, 3వ తేదీన డిఎంహెచ్వో షోకాజ్ నోటీసులు ఇచ్చినప్పటికీ, వారం గడిచినా ఎటువంటి కార్యాచరణ లేదు. అర్హతలేని డాక్టర్లతో వైద్యం చేయించడం, నకిలీ డిగ్రీలు వినియోగించడం, పీసీపీఎన్డీటీ చట్టం (1994),ఎన్ఎంసీ చట్టం (2019) ఉల్లంఘించడం ద్వారా ప్రజారోగ్యాన్ని ముప్పుపెట్టే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దీనికి డిఎంహెచ్వో డాక్టర్ కోటాచలం సహకరించడం బాధాకరమని ఆయన తెలిపారు. అతనిపై విచారణ జరిపి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రభుత్వ వైద్య రంగం పై తమ ఆందోళన వ్యక్తం చేశారు. నకిలీ డాక్టర్లపై చర్యలు తీసుకునే వరకు రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కుంట్ల ధర్మార్జున్ (తెలంగాణ జనసమితి), కొత్తపల్లి శివకుమార్ (మాస్ లైన్ పార్టీ), లింగయ్య (డిటిఎఫ్), రాంబాబు (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్), పోలేబోయిన కిరణ్ (పిడిఎస్‌యు), వీర బోయిన లింగయ్య (బీసీ విద్యార్థి సంఘం), వడ్డేపల్లి నరేష్ (సమతా సైనిక్ దళ్), బాసిపంగు సునీల్, పోరెళ్ల విప్లవ్ కుమార్, అడ్వకేట్ అశోక్, దారావత్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎప్ సెట్ ఫలితాల్లో జయ విద్యార్థుల ప్రభంజనం

రాష్ట్రస్థాయిలో 141వ ర్యాంక్ సాధించిన కె.ఉజ్వన్
ప్రజా గొంతుక న్యూస్,(మే11) సూర్యాపేట:




ఆదివారం వెలువడిన ఎప్ సెట్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు జిల్లా కేంద్రంలోని జయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఆదివారం ఆ కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎప్ సెట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కె.ఉజ్వన్ 141వ ర్యాంక్, జి.తేజశ్రీ 266వ ర్యాంకును సాధించినట్లు తెలిపారు. వీరితోపాటు సిహెచ్.హన్షిత శ్రీ 695వ ర్యాంక్, టి.అమూల్య 913వ ర్యాంక్, బి.లాస్య 917వ ర్యాంక్, పి.అమిత్ సూర్య 1948, బి.శివమణి 2270, డి జగదీష్ రాజు 2935, వై.ప్రదీప్ 3364, కె.సాయి నందన్ 3977, జి.నవదీప్ రెడ్డి 4003, సిహెచ్.కుశల్ రాజు 5044, సిహెచ్.అక్షయ భారతి 5583, కె.యామిని 5823, ఎం.హన్సిని 5843, వి.బిందుమాధవి 6002, ఎస్.నక్షత్ర 6630, కె.పవన్ కుమార్ 7280, జి.సాయిరాం 8325, ఆర్.ప్రియదర్శిని 8328, ఎం.సాద్విక 8361, సిహెచ్.వైశాలిని 8449, జె.కీర్తన 8989, ఎ.కిషోర్ 9502వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. మొత్తం 160 మంది ఎంపీసీ విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కాగా వీరిలో 1000లోపు 5గురు, 5 వేల లోపు 11 మంది, 10వేల లోపు 24 మంది, 25 వేల లోపు 53 మంది విద్యార్థులు ర్యాంకులను సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషిచేసిన అధ్యాపకులను అభినందించారు.తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నిరుపేదమాతృమూర్తులకు చీరలు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో ఆదివారం మాతృ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని పలువురు పేద మాతృమూర్తులను గుర్తించి వారిని సత్కరించి చీరలను పంపిణీ చేశారు. అనంతరం దిశ ప్రొటెక్షన్ కార్యాలయంలో కేకును కట్ చేసి మాతృ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ మాట్లాడుతూ సృష్టికి మూలమైన మాతృమూర్తులను గౌరవించడం ప్రతి ఒక్కరి కనీస ధర్మం అని అన్నారు. నవ మాసాలు మోసి జన్మనించడమే కాకుండా సమాజంలో ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేందుకు తల్లి చేయని శ్రమ ఉండదని అటువంటి మాత్రం మూర్తులను కడవరకు పూజించడంతోనే మానవ జన్మ పరిపూర్ణమవుతుందని అన్నారు. ఎంతోమంది మాతృమూర్తులు ఆదరణ లేక ఆశ్రమాలలో తమ వృద్ధాప్యాన్ని గడిపోవటం దురదృష్టకరమని తల్లితండ్రులను వృద్ధాశ్రమాలలో చేర్పించే ప్రతి ఒక్కరు భవిష్యత్తులో వారు కూడా అటువంటి అనుభవాలే ఎదుర్కొంటారని అన్నారు. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలతో పాటు మాతృ దినోత్సవ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఆమె స్పష్టం చేశారు.జాతీయ అధ్యక్షులు బివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణి ల సారథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మాతృ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా భద్రాచలంలో నిరుపేద మాతృమూర్తులకు చీరల పంపిణీ కూడా నిర్వహించామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్రవంతి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఎం డీ ర్ ఫౌండేషన్ బేబీ కిట్ల పంపిణీ,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు మే 11,




పటాన్ చెరు పట్టణంలోని ఎండీర్ ఫౌండేషన్ కార్యాలయంలో మాతృదినోత్సవం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజ్, పృథ్వీరాజ్ తల్లి శ్రీమతి మాదిరి తులసి లక్ష్మి బాలింతలకు అవసరమైన నిత్యవసర వస్తువులతో కూడిన బేబీ కిట్లను స్వయంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఎండీర్ ఫౌండేషన్ చేపడుతున్న నిరంతర సామాజిక సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా మదర్స్ డే ప్రత్యేక కేక్ కట్ చేసి, సమాజ నిర్మాణంలో తల్లుల పాత్రను గౌరవిస్తూ అందరికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, మహిళా శక్తీకరణ తదితర రంగాల్లో ఎండీర్ ఫౌండేషన్ గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజల్లో విశేషంగా ఆదరణ పొందుతున్నాయని ఈ సందర్భంగా పలువురు పాల్గొన్నవారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పృథ్వీరాజ్ పిన్ని ఏలేశ్వరు , కల్పనా , జఖీరా , ఎండీర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# అమ్మ ప్రేమకు మించిన ప్రేమ లోకంలో ఏదీ లేదు

అమ్మ ప్రేమలో స్వార్థం ఉండదు రాపర్తి నాగమ్మ ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి శ్రీనివాస్ గౌడ్
ఆర్ఎన్ ఫౌండేషన్ రాపర్తి బేబీ స్టూడియో ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ
ప్రజా గొంతుక న్యూస్,(మే11) సూర్యాపేట:

అమ్మ ప్రేమకు మించిన ప్రేమ ఈ లోకంలో ఏదీ లేదు అమ్మ ప్రేమ లో స్వార్థం ఉండదని రాపర్తి నాగమ్మ ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ దుర్గ ఫోటో స్టూడియో అధినేత రాపర్తి శ్రీనివాస్ గౌడ్ ఆదివారం మదర్స్ డే సందర్భంగా రాపర్తి నాగమ్మ ఫౌండేషన్ రాపర్తి బేబీ స్టూడియో ఆధ్వర్యంలో సూర్యాపేట పాత బస్టాండ్ ఎదురుగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు మాతృ దినోత్సవ సందర్భంగా తమ తల్లిని గుర్తుకు చేసుకుంటూ ఒక మంచి కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రతి ఒక్కరు కూడా సేవా కార్యక్రమంలో పాల్గొంటూ పిల్లలకు సేవా కార్యక్రమంలో ప్రోత్సహిస్తూ ఎలాంటి శుభకార్యం జరిగిన ఆరోజున సహాయం అందిస్తూ ఇతరులకు సేవ చేసే విధంగా అందరూ ఉండాలని మాట్లాడం జరిగింది ..ఈ కార్యక్రమంలో రాపర్తి మన్సూర్ గౌడ్, మాందాస్ అభిరామ్, సాయిరాం, రాపర్తి చరణ్, నందిని, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 11కొండమల్లేపల్లి.




కొండమల్లేపల్లి పట్టణంలోని సిద్ధార్థ రెసిడెన్షియల్ హై స్కూల్లో 2001-2002 సంవత్సరంలో పదవ తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానికంగా గురువులతో అపూర్వమైన ఆత్మీయ ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల నిర్వహకులు చిట్టెడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువుల మాట విని సన్మార్గంలో నడిచిన ప్రతి విద్యార్థి ఉన్నత పదవులలో, గౌరవప్రదమైన హోదాలో నిలబడతారని అన్నారు. పూర్వ విద్యార్థులు తమ స్నేహితులతో, ఉపాధ్యాయులతో అలనాటి స్మృతులను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీను, చంద్రమౌళి, చక్రధర్, పూర్వ విద్యార్థులు ఆనంద్ బాబు , దాసు, అబ్దుల్ రహీం ,దేవీలాల్, సైదులు ,సతీష్, శ్రీను, కార్తీక్ ,కృష్ణ ,లక్కు, మధుసూదన్ రెడ్డి, పొగాకు మల్లేష్, పురుషోత్తం రెడ్డి, రాజేష్, రాజు ,రాంబాబు, రమేష్ బాబు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ శాసనసభ్యులు అమరజీవి

కామ్రేడ్ ఓంకార్ శతజయంతి కాగడ ప్రారంభ యాత్ర సభను జయప్రదం చేయండి.
ఎం సిపిఐ యు ప్రజా గొంతుక న్యూస్,(మే11) సూర్యాపేట:

వరంగల్ జిల్లా మచ్చా పూర్ వద్ద ఆసియా ఖండంలో అతి పెద్ద స్మారక స్థూపం వద్ద మే 12 వ తేదీన సాయంత్రం 4 గం లకు అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి ప్రారంభ సభ ను జయప్రదం చేయుటకు కామ్రేడ్ ఓంకార్ పుట్టిన గ్రామం ఏపూరు నుండి ప్రారంభమగు కాగడ సభను జయప్రదం చేయాలని ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ తెలిపారు. ఏపూరిలో జరిగే కాగడ యాత్ర ప్రారంభ సభను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రారంభిస్తారని ఈ కార్యక్రమానికి ఎం సిపిఐయు పార్టీ జాతీయ కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య హాజరవుతున్నారనికావున ప్రజలు , ప్రజా తంత్ర వాదులు, మేదావులు, కవులు, కళాకారులు, ఓంకార్ అభిమానులు అనుచరులు సహచరులు విద్యార్థి,యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వరికుప్పల వెంకన్న, షేక్ నజీర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# పేద మధ్యతరగతి ప్రజలందరికీ సేవ చేయడమే మన అమ్మ హాస్పిటల్ లక్ష్యం

డాక్టర్ సుధీర్ కుమార్ నూతన సొంత భవనంలో ప్రారంభించిన మన అమ్మ హాస్పిటల్
డాక్టర్ సుధీర్ కుమార్ తల్లిదండ్రులు దాచేపల్లి అంజయ్య లక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించిన మన అమ్మ హాస్పిటల్
ప్రజా గొంతుక న్యూస్,(మే11) సూర్యాపేట

సూర్యాపేట జిల్లా పరిసర ప్రాంత పేద మధ్యతరగతి ప్రజలకు సేవ చేయడంలో అమ్మ హాస్పిటల్ వైద్యం రంగంలో ప్రతి ఒక్కరికి సేవలను అందిస్తుందని డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 44 వార్డులో సోమవారం నూతనంగా నిర్మించుకున్న భవనంలోనికి అమ్మ హాస్పిటల్ ను దాచేపల్లి అంజయ్య, లక్ష్మి తల్లిదండ్రుల చేతుల మీదుగా నూతన భవన ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి మన సూర్యాపేటలో మన అమ్మ హాస్పిటల్ సేవలను వినియోగించుకున్న సూర్యాపేట పట్టణ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ అదే విధంగా నూతనంగా భవన నిర్మాణం ఏర్పరచుకొని సొంతభవనంలోనికి మార్చడం జరిగిందని తెలిపారు. అదే తరహాలో ప్రజలందరూ గమనించి అమ్మ హాస్పిటల్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు మన అమ్మ హాస్పిటల్ సేవలు ఎప్పుడు ఉంటాయని సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరూ మన అమ్మ హాస్పిటల్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు, పోతు భాస్కర్, జుట్టుకొండ సత్యనారాయణ, తూముల భుజంగరావు, ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ హర్ష, డాక్టర్ రమేష్ చంద్ర, ఆనంద్ దాంగ్డే, జిల్లా ప్రసాద్, జితేందర్, శ్రీనివాస్, ఉపేందర్, నీల శ్రీనివాస్, ప్రసన్న, ఎగ్గడి శ్రీనివాస్, అంజయ్య, ఇంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు





# చెగూర్‌లో లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగాఉచిత వైద్య శిబిరం

గ్రామీణుల ఆరోగ్యానికి అండగా లిమ్స్ హాస్పిటల్ సేవలు,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
డాక్టర్ రామ్ రాజ్ చేపట్టిన సేవా కార్యక్రమానికి విశేష స్పందన షాద్ నగర్/మే 11/ప్రజా గొంతుక(రాజమోని రవీందర్ గౌడ్)



నందిగామ మండల పరిధిలోని చెగూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం ఘనవిజయం సాధించింది. లిమ్స్ హాస్పిటల్ మరియు బిగ్ టీవీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరాన్ని షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డాక్టర్ రామ్ రాజ్ చేపట్టిన ఈ శిబిరం ఎంతో అవసరమైనది. ప్రభుత్వంగా ఇటువంటి సేవా కార్యక్రమాలకు పూర్తి సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. లిమ్స్ హాస్పిటల్ నిబద్ధత ఇతర సంస్థలకు ఆదర్శంగా నిలుస్తోంది," అని అన్నారు.డాక్టర్ రామ్ రాజ్ మాట్లాడుతూ"పల్లెల్లో వైద్య సేవలు అందుబాటులో ఉండాలన్నదే మా లక్ష్యం. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, కంటి, డెంటల్, బీపీ, షుగర్, ఈసీజీ తదితర విభాగాల్లో నిపుణులు సేవలందించారు. ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చూపకుండా, నిరంతరంగా పరీక్షలు చేయించుకోవాలి," అని పిలుపునిచ్చారు.ఈ శిబిరంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన మందులు ఉచితంగా అందించడంతో పాటు ఆరోగ్య సలహాలు కూడా ఇచ్చారు.గ్రామస్తులు స్పందిస్తూ "డాక్టర్ రామ్ రాజ్, సేవా తపన అభినందనీయం. పల్లెల్లో ఇలాంటి శిబిరాలు తరచూ నిర్వహిస్తే ప్రజల ఆరోగ్య స్థితి మెరుగవుతుంది. ఆయన బృందం ఎంతో శ్రమించి సేవలందించడాన్ని మేం హర్షిస్తున్నాం," అని అభిప్రాయపడ్డారు.ఈ శిబిరాన్ని విజయవంతం చేయడంలో గ్రామ యువత, వాలంటీర్లు, స్థానిక నాయకులు గొప్పగా సహకరించారు.

# ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ మధు, బీఆర్ఎస్ సీనియర్ నేత దిండిగాల తదితరులతో కలిసి మూగ జీవాలకు పండ్లు అందజేత

11/05/2025



ఆకలితో నఖనఖలాడుతున్న మూగజీవాలకు (కోతులు) రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దిండిగాల రాజేందర్ తదితరులు ఆహారాన్ని (పండ్లు)అందించారు.అడవుల్లో పండ్లు, ఫలాలు దొరకని పరిస్థితులు తలెత్తడంతో కోతులు ఆకలితో అలమటిస్తూ ఆహారాన్ని వెతుక్కుంటూ రోడ్లపైకి రావడం జరుగుతున్నది.కాగా,ఎంపీ రవిచంద్ర,ఎమ్మెల్సీ మధు, బీఆర్ఎస్ నాయకుడు రాజేందర్ తదితరులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం దాసుతండాలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ-హరిసింగ్ ఇంట్లో జరిగిన శుభ కార్యానికి హాజరై ఖమ్మం తిరిగి వస్తుండగా రోళ్లపాడు అటవీ ప్రాంతంలో రోడ్డుపై ఆగి కోతులకు అరటి పండ్లు,పుచ్చ కాయలు,నీళ్లు అందించి వాటి ఆకలిని, దాహార్తిని తీర్చి పుణ్యం మూట కట్టుకున్నారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం-ఇల్లందు-కొత్తగూడెం మార్గంలో తరుచూ రాకపోకలు సాగిస్తుంటారు.ఈ సందర్భాలలో ఎంపీ రవిచంద్ర తన కారులో అరటి పండ్ల గెలలు వేసుకుని వచ్చి ఆ మూగ జీవాలకు ఆహారాన్ని అందించి వాటి ఆకలి తీరుస్తుంటారు.ఇదేమాదిరిగా ఆదివారం ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ మధు, బీఆర్ఎస్ సీనియర్ నేత దిండిగాల తదితరులతో కలిసి వాటికి ఆహారాన్ని అందించి తమ విశాల హృదయాన్ని,దయాగుణాన్ని మరోసారి చాటుకున్నారు.

# రక్తదానం చేసిన మండల యూత్ వైస్ ప్రెసిడెంట్

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



అత్యవసర చికిత్స నిమిత్తం జగిత్యాలకు చెందిన గాయత్రి కి బి పాజిటివ్ రక్తం అవసరం అవగా పేషంట్ బంధువులు రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జక్కుల సాగర్ ని అడుగగా అతను వెంటనే స్పందించి జగిత్యాల బ్లడ్ బ్యాంకు కి వెళ్లి రక్తదానం చేశారు బంధువులు గ్రామస్తులు మాట్లాడుతూ ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన వ్యక్తిగా చిరస్థాయిలో సాగర్ నిలిచిపోతారని అన్నారు

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

ప్రజా గొంతుక/ కేసముద్రం/ మే/ 11




కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామ కృషి విద్యానికేతన్ హై స్కూల్ కి చెందిన 2006 -07 ఎస్ ఎస్ ఎస్సి పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకే చోట కలుసుకున్నారు. చిన్నప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు. ఆటపాటలతో పూర్వ విద్యార్థులు సందడి చేశారు. అప్పటి గురువులు , హెచ్ఎం మోడెం రవీందర్ గౌడ్, చందా గోపి, శ్రీనివాస్, రవికుమార్, భాస్కర్ , తుంపిల్ల రవీందర్, కుమారస్వామి లకు శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వేణుమాధవ్, సతీష్, సల్మాన్ ఖాన్, ప్రవీణ్ , మనోహర్, రజిని, భవాని, కల్పన, సుప్రజ, కిరణ్మయి, సురేందర్, రమేష్, స్వర్ణలత, విజయ్, యాక లక్ష్మి ,రవి, అశోక్, సురేష్, రంజిత్ ,నవీన్, సురేష్, స్వప్న ,రత్నకుమారి, సుష్మ ,రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

ప్రజా గొంతుక/ అజీజ్ నగర్ /మే/ 11

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు ఆదర్శ్ -మౌనికలను ఆశీర్వదించారు.మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఏర్పుల (రసమయి)బాలకిషన్-రజియ దంపతుల కనిష్ఠ పుత్రుడు ఆదర్శ్ పెళ్లి చింతకుంట సంజీవ్ -వసంత దంపతుల ఏకైక కూతురు మౌనికతో మొయినాబాద్ సమీపాన అజీజ్ నగర్ పీ.వీ.కన్వెన్షన్ హాలులో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర అక్షింతలు వేసి,పుష్పగుచ్ఛమిచ్చి నూతన వధూవరులు ఆదర్శ్ -మౌనికలకు తన ఆశీస్సులు అందజేశారు.నూతన వధూవరుల తల్లితండ్రులు బాలకిషన్-రజియ, సంజీవ్ -వసంత, వారి కుటుంబ సభ్యులకు ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# తెలంగాణలో అమ్మాయిలు తగ్గిపోతున్నారు తాజా రిపోర్టు వెల్లడి,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం మే 11,



కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలోని జనగణన విభాగం విడుదల చేసిన ఒక రిపోర్టులో షాకింగ్ నిజం వెలుగు చూసింది. తెలంగాణ రాష్ట్రంలో లింగ నిష్పత్తి అంతకంతకూ పెరుగుతోందన్న చేదునిజానికి సంబంధించిన గణాంకాల వెల్లడయ్యాయి.రాష్ట్రంలో ఆడపిల్లల సంఖ్య అంతకంతకూ తగ్గుతోందని వెల్లడైంది.2019లో ప్రతి వెయ్యి మంది మగ శిశువులకు 953 మంది ఆడ శిశువులు పుడితే. 2021లో ఆడ శిశువుల సంఖ్య ఆందోళనకర స్థాయికి పడిపోయింది. కేవలం ప్రతి వెయ్యి మంది అబ్బాయిలకు 922 మంది అమ్మాయిలే పుడుతున్న వైనం వెలుగు చూసింది. తెలంగాణ రాష్ట్రంలో జననాల రేటు గ్రామీణ ప్రాంతాల్లో కంటే పట్టణ ప్రాంతాల్లోనే జననాల రేటు ఎక్కువగా ఉన్నట్లు తేలింది.2021లో గ్రామీణ ప్రాంతాల్లో 1,96,166 మంది పుడితే. పట్టణ ప్రాంతాల్లో 4,15,485 మంది పుట్టినట్లుగా రిపోర్టు వెల్లడించింది. అదే సమయంలో 2021లో పుట్టిన పిల్లల్లో 3.18 లక్షల మంది మగ శిశువులకు 2.93 లక్షల మంది ఆడ శిశువులు పుట్టినట్లుగా గుర్తించారు. ఇక. 2021లో కొవిడ్ కారణంగామరణాల సంఖ్య తెలంగాణలో 15.4 శాతం పెరిగిన విషయాన్ని వెల్లడించింది.2021లో గ్రామీణ ప్రాంతాల్లో 1.08 లక్షల మంది చనిపోతే. పట్టణ ప్రాంతాల్లో 1.26 లక్షల మంది మరణించారు. 2021లో మొత్తం 2.34 లక్షల మంది చనిపోగా. అందులో పురుషులు 1.35 లక్షలు కాగా. మహిళలు 98 వేల మంది ఉన్నారు. నవజాత శిశువుల విషయానికి వస్తే గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా చనిపోవటం గమనార్హం.2021లో మొత్తం 2.34 లక్షల మంది చనిపోతే అందులో 76 శాతం మంది 55 ఏళ్లకు పైబడిన వారు ఉన్నట్లుగా గుర్తించారు.ఇందులో 35-44 ఏళ్ల వయస్కుల్లో 12 వేల మంది, 45-54 మధ్య వయసు వారు 22 వేల మంది. 55-64 మధ్య వయసున్న వారు 42 వేల మంది.. 65-69 ఏళ్ల మధ్య వయస్కులు 85 వేల మంది. 70 ఏళ్లు పైబడిన వారిలో 51 వేల మంది మరణించారు. నవజాత శిశు మరణాల్లో మొదటి స్థానం హైదరాబాద్ కాగా. రెండో స్థానంలో పెద్దపల్లి జిల్లా నిలిచింది.తెలంగాణలో 2021లో మొత్తం 6.11 లక్ష లమంది పుడితే. ఇందులో అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలోనే 95,666 మంది పుట్టగా. అతి తక్కువగా ములుగు జిల్లాలో 3868 మంది మాత్రమే పిల్లలు పుట్టారు. జననాల విషయంలో హైదరాబాద్ తర్వాత మేడ్చల్. నిజామాబాద్.సంగారెడ్డి. వరంగల్ అర్బన్. నల్గొండ. ఖమ్మం జిల్లాలు నిలిచాయి.




# జగదేకవీరుడు అతిలోకసుందరి రి రిలీజ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మెగాస్టార్ చిరంజీవి, శ్రీదేవి నటించిన 'జగదేకవీరుడు అతిలోకసుందరి' చిత్రం 35 ఏళ్ల తర్వాత మళ్లీ విడుదలైంది. ఈ సినిమాకు అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. చాలామంది ఈ సినిమాను థియేటర్లలో చూసి ఆనందిస్తున్నారు. ఒక జంట చిరంజీవి, శ్రీదేవి వేషధారణలో వచ్చి సినిమా చూసి సందడి చేశారు. విజయవాడలో ఓ యువతి శ్రీదేవిలా ముస్తాబై థియేటర్‌కు రావడంతో అందరూ ఆశ్చర్యపోయారు.తెలుగు చిత్ర పరిశ్రమలో ఎవర్‌గ్రీన్ సోషియో ఫాంటసీ మూవీ 'జగదేకవీరుడు అతిలోకసుందరి'. మెగాస్టార్ చిరంజీవి, అలనాటి అందాల తార శ్రీదేవి జంటగా నటించిన ఈ చిత్రానికి కె. రాఘవేంద్ర రావు దర్శకత్వం వహించారు. వైజయంతీ మూవీస్ బ్యానర్ లో అశ్వినీ దత్ నిర్మించారు. ఈ క్లాసిక్ మూవీ వచ్చి నేటికి 35 ఏళ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో శుక్రవారం మరోసారి థియేటర్లలోకి తీసుకొచ్చారు. గ్రాండ్ గా థియేటర్లలో రీ-రిలీజ్ చేశారు.వరల్డ్ వైడ్ గా వీలైనన్ని ఎక్కువ స్క్రీన్స్ లో విడుదల చేసారు.దీనికి మెగా ఫ్యాన్స్ నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది.మరోసారి థియేటర్లలో ఈ చిత్రాన్ని చూసి ఎంజాయ్ చేస్తున్నారు. అప్పట్లో ఈ సినిమాని చూడలేకపోయిన ఆడియన్స్.రీ-రిలీజ్ కారణంగా బిగ్ స్క్రీన్ మీద చూసే ఛాన్స్ దక్కిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ సినిమా చూడటానికి ఓ జంట అచ్చం చిరంజీవి - శ్రీదేవి డ్రెస్సులతో థియేటర్ కు వెళ్లారు. అయితే వారికి షాక్ తగిలిగింది.సినిమాలోని 'అబ్బనీ తియ్యనీ దెబ్బ'పాటలో చిరు-శ్రీదేవి జంట లేత నీలం రంగు దుస్తుల్లో కనిపిస్తారు.'జగదేకవీరుడు అతిలోకసుందరి' రీరిలీజ్ సందర్భంగా.. ఓ అభిమాన జంట అదే డ్రెస్సులో సినిమాకి వెళ్లారు. అయితే స్క్రీన్ మీద చిరంజీవి - శ్రీదేవి వేసుకున్న డ్రెస్సులు గ్రీన్ కలర్ లో కనిపించడంతో ఒక్కసారిగా అవాక్కయ్యారు.అయినా సరే అబ్బనీ తియ్యనీ దెబ్బ అంటూ డ్యాన్స్ చేసి ఆకట్టుకున్నారు. బెంగుళూరులోని ఓ థియేటర్లోనూ ఓ యంగ్ కపుల్ ఈ సాంగ్ కి ఒరిజినల్ కాస్ట్యూమ్స్ లో డ్యాన్స్ చేసారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది.జగదేకవీరుడు అతిలోకసుందరి' సినిమా ప్రింట్ ని లేటెస్ట్ టెక్నాలజీని ఉపయోగించుకొని రీమాస్టర్ చేసారు. పాత రీల్స్ ని తీసుకొచ్చి డిజిటలైజ్ చేసారు. 2డీతో పాటుగా 3డీ ఫార్మాట్ లోనూ అందుబాటులోకి తీసుకొచ్చారు. దీని కోసం మేకర్స్ ఎంతో కష్టపడ్డారు. అయితే ప్రింట్ డ్యామేజ్ అవ్వడంతో కొన్ని చోట్ల కలర్స్ మార్చినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ 35 ఏళ్ళ క్రితం వచ్చిన సినిమాని ఈతరం ప్రేక్షకులను ఆకర్షించేలా మంచి క్వాలిటీతో తీసుకొచ్చిన చిత్ర బృందం కృషిని అభినందించాల్సిందే.

# చదరంగం పోటీలకు విశేష స్పందన

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు





జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఓపెన్ అండర్ 15 విభాగంలో చదరంగం పోటీలు కు స్పందన లభించింది ఈ చదరంగం పోటీల్లో వందమంది క్రీడాకారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సీనియర్ అకౌంటెంట్ రమణమూర్తి మాట్లాడుతూ భావితరాల విద్యార్థి విద్యార్థులు ఏహాగ్రతతో అన్ని రంగాలలో రాణించాలని వారు చేసే పనిలో గుర్తింపు ఉండేలా ఉండాలని అని అన్నారు. జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కనకయ్య చదరంగం పోటీలో గెలుపొందిన క్రీడాకాలకు నగదు బహుమాతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యూరో ఫిజీషియన్ డాక్టర్ వెంకట్, జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కాకంటి కుమార్, సృజన్ కుమార్, తాటిపల్లి సతీష్ బాబు, చదరంగం క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.....

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాగొంతుక (పాపన్నపేట మే 11)



రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కుర్తివాడ గ్రామంలో ఆదివారం జరిగింది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన కర్రోళ్ల శేఖర్ (62) స్థానిక హనుమాన్ ఆలయంలో పని చేస్తున్నాడు.ఆదివారం ఉదయం మందులు తెచ్చుకునేందుకు తన టీవీఎస్ ఎక్సెల్ పై పాపన్నపేటకు బయలు దేరాడు.గ్రామ గేటు వద్దకు రాగానే మిన్ పూర్ వైపు నుండి మెదక్ వైపు వెళ్లే బైక్ వేగంగా ఢీ కొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి.దీంతో స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదైందని ఎస్సై పేర్కొన్నారు.






# ఆపరేషన్ సిందూర్.ఎయిర్‌ఫోర్స్ సంచలన ప్రకటన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఏటా 100 క్షిపణుల తయారీ ప్రధానమత్రి నరేంద్ర మోదీ 2018లో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌తో ప్రారంభించిన డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా ఈ యూనిట్‌ను ప్రకటించారు. రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ యూనిట్‌లో ఏటా 80 నుంచి 100 బ్రహ్మోస్ క్షిపణులను తయారు చేస్తారు. అదనంగా ఏటా 100 నుంచి 150 నెక్స్ట్ జనరేషన్ బ్రహ్మోస్ క్షిపణులను కూడా తయారు చేయనున్నారు. 2021లో ఈ యూనిట్‌కు శంకుస్థాపన జరిగింది.డిఫెన్స్ కారిడార్ ప్రాజెక్టు తొలి ఫేజ్ కింద 1,600 హెక్టార్ల భూమని ఇప్పటికే కేటాయించామని, పలు కీలక కంపెనీలు ఎంఓయూలు చేశాయని అధికారులు తెలిపారు. మరో యూనిట్ ఏర్పాటుకు బీహెచ్ఈఎల్‌తో చర్చలు జరుగుతున్నాయని ఉత్తరప్రదేశ్ ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ అథారిటీ సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. మొత్తం కేటాయింపులో బ్రహ్మోస్ ఫెసిలిటీకి 80 ఎకరాలు కేటాయించామని, లక్నో నోడ్‌లో 12 కంపెనీలకు 117 ఎకరాలు కేటాయించామన్నారు. ఇక్కడ ఏరోస్పేస్ రక్షణ తయారీలో ఉపయోగించే పదార్థాలను ఉత్పత్తి చేస్తారని, వీటిని మిషన్ చంద్రయాన్ వంటి అంతరిక్ష కార్యక్రమాలు, ఫైటర్ జెట్‌లలో ఉపయోగిస్తారని చెప్పారు.



# ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను రక్షించాలి

దేశ సంస్కృతికి ఆదివాసీలె మూల కారణం ప్రజావంతుక మే 11 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి:ఆదివాసీలు తమ యొక్క పురాతన కాలం నుంచి వస్తున్నటువంటి ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలను క్రమం తప్పకుండా ప్రతి ఒక్కరు కూడా పాటించి ఆచరణలోకి తెస్తూ వాటిని రక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇంటి పేరు మీద బ్రతుకుతున్నటువంటి ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అలాంటి ఆదివాసీల యొక్క ఇల వేల్పులను ప్రతి ఒక్కరు కాపాడటానికి కృషి చేయాలని ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు న్యాయవాది ఉయిక రవి పిలుపునిచ్చారు.ఇటీవల ములకలపల్లి మండలం జగన్నాథపురం మడివి వారి ఇలవేల్పుల దేవమైన అందల్ కోసల్,చాపరాల పల్లి గుట్టగూడెంలో కట్టం వారి ఇలవేల్పు చిన్నరాము,ఈదే ఓరడు,ఈదే డోకిరి వేల్పులను సందర్శించడం జరిగింది.ప్రతి ఒక్కరు ఇంటి పేరు మీద అన్ని రకాల సదుపాయాలు ఉద్యోగాలు,ఆచారం,పెళ్లిళ్లు,రెవెన్యూ పట్టాలు,పోడు పట్టాలు,డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లు,రైతుబంధు,రైతు బీమా ఉద్యోగాల రిజర్వేషన్,స్కాలర్షిప్లు,ట్రైకర్ లోన్లు,ఎస్టీ సర్టిఫికెట్లు,ఏజెన్సీకి సంబంధించినటువంటి చట్టాల హక్కులు లబ్ది పొందటం,ఐదవ షెడ్యూల్ హక్కులు,ఫారెస్ట్ భూములలో కమ్యూనిటీ రైట్స్,ఇలా అన్ని రకమైనటువంటి హక్కులను ఒక్క ఇంటి పేరు మీద మాత్రమే లబ్ది పొందుతున్నామని అలాంటి ఇంటి పేరు లేకపోతే ఎటువంటి గుర్తింపు లేకుండా శూన్యంగా మిగిలిపోతామని,అందుకే పురాతన కాలం నుంచి కూడా ఆదివాసీలు భిన్నమైన సంస్కృతిలలో ఆచార వ్యవహార సంస్కృతి సాంప్రదాయాలు పాటిస్తూ వస్తున్నారని అలాంటి సంస్కృతిని భంగం కలిగించడానికి బ్రిటిష్ వారు ముస్లింలు రకరకాల గిరిజనేతర మతాలను ఏజెన్సీలోకి వచ్చి ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను చిన్నభిన్నం చేసి విభజించు పాలించు అన్న విధంగా చేయడానికి వారు పన్నని పన్నాగం లేదని,దానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు కూడా ఆదివాసీలు నిర్వహించారని పెద్ద ఎత్తున పోరాటాలు జరిగి వేలమందిని ఊచ కోత కోశారని ఇప్పటికీ లెక్కలు కూడా కొంతమేర తెలిసిందని,వారి వేల్పులు కన్నతల్లులని, అలాంటి కన్నతల్లిని దూరం చేయలేదని,పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తే సంస్కృతి సంప్రదాయాలకు లోబడి అనేక చట్టాలు చేశారని ఆ చట్టాల వలనే ఈరోజు కొద్దో గొప్ప బ్రతుకుతున్నామని,ఇది మొత్తం మా యొక్క పూర్వీకుల బిక్షే అనీ,మేము తినే ప్రతి అన్నం ముద్దలో వారి నెత్తుటి మరకలు,ఆర్తనాదాలు,ఆత్మలు ఘోషిస్తున్నాయని,కనుకనే ఈరోజు గిరిజనేతర మతాలకు బినామీలుగా మారకుండా సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తున్నారని,దానికి నిదర్శనమే నేటి ఇలవేల్పుల రకరకాల పండుగలనీ వారు అన్నారు.నేటికి ఏ ఒక్కరు కూడా సంస్కృతి సాంప్రదాయాలను వదులుకోలేదని,సంస్కృతిని వదిలిపెట్టడం అంటే కన్నతల్లిని దూరం చేయడమేనని,కన్నతల్లికి అన్నం పెట్టని వాడు చదువులు,శాస్త్రాలు చదివినా,ధర్మ,పుణ్య కార్యక్రమాలు చేసిన ఎంత వ్యర్థమో,ఇంటి పేరు మీద బ్రతుకుతున్నటువంటి ప్రతి ఒక్క ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు పాటించకపోవడం అంటే తల్లిపాలు తాగి రొమ్మును గుద్దటమేనని వారు అన్నారు.కొంతమంది మాత్రమే గిరిజనేతర మతాలకు బినామీలుగా ఉంటున్నారని,అలాంటి వారు కూడా సంస్కృతి సాంప్రదాయాలు పాటించాలని,ఆదివాసీలు ప్రకృతినీ పంచభూతాలు ఇలా రకరకాల పద్ధతులలో ఆదివాసీలు పూజలు చేస్తూ సంరక్షిస్తున్నారని,పర్యావరణాన్ని కూడా తగిన మోతాదులో నిర్వహణ చేయడం జరుగుతుందని, ప్రపంచ దేశాలే నేడు మన సంస్కృతిని గౌరవిస్తున్నాయని అది మన పూర్వీకులు నేర్పినటువంటి నాగరికత అని,నేడు ప్రపంచంలో మనము నిదర్శనంగా ఉండాలని వారు కోరారు.ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు కాపాడటానికి రక్షించడానికి గత వందల సంవత్సరాల నుంచి కూడా భయంకరమైన అనేక చట్టాలు చేసినప్పటికీ వాటిని మొత్తం కూడా పాలక ప్రభుత్వాలే నీరు గారు వస్తున్నాయని,ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను రక్షించడానికి కొత్త చట్టాలు ఏమి చేయనవసరం లేదని ఉన్న చట్టాలు అమలు చేస్తే చాలని,ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలకు భంగం కలిగించాలని చూసే వారి మీద పిడియాక్ట్ లు,రౌడీషీటర్ నమోదులు చేయాలని ఉన్న నేటికీ ఒక కేసు కూడా నమోదు కాలేదనివేల్పుల తలపతులకు ఉన్నటువంటి విశేషమైన అధికారాలను ఉపయోగించుకోవాలని వాటిని ఉపయోగించిన పనిచేయకుండా ప్రభుత్వాలు అధికార యంత్రాంగం పూనుకొని ఉన్నాయని వారు విమర్శించారు.ఆదివాసీలు స్వేచ్ఛగా ప్రకృతి పంచభూతాలు రకరకాల పండుగలు నిర్వహిస్తూ స్వేచ్ఛగా వారి సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ జీవనం కొనసాగిస్తున్నారని,వారి సంస్కృతి సాంప్రదాయాలకు భంగం కలగడం అంటే వారి స్వేచ్ఛకు భంగం కలగడమేనని,భారత రాజ్యాంగ ప్రకారం ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ హక్కు ఉందని కానీ ఇంకొకరు స్వేచ్ఛకు భంగం కలిగించే హక్కు లేదని,ఆదివాసి ప్రాంతాలలో చట్టాలు హక్కులు రాజ్యాంగం సంస్కృతి సాంప్రదాయాలు అమలులో ఉన్నాయని,కాబట్టి వారి స్వేచ్ఛకు భంగం కలిగించడమే అవుతుందని ఇప్పటికైనా ఆదివాసీలు పునరాలోచన ఆత్మ విమర్శ చేసుకుని సంస్కృతి సాంప్రదాయాలను పాటించాలని వారు కోరారు.కానీ దానికి వ్యతిరేకంగా జరుగుతుందని దీనిపైన ప్రభుత్వాలు గిరిజన సంక్షేమ శాఖలు పునరాలోచన చేయాలని ఇప్పుడు ఉన్నటువంటి చట్టాలను పరిగణలోకి తీసుకొని,లోబడి అడ్మినిస్ట్రేషన్ కొరకు ప్రొసీడింగ్స్ లేదా ఇతర సర్కులర్లు జీవోలు ఇవ్వాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కట్టం శ్యాం కుమార్,కట్టం వారి వేల్పులు తలపతి రాజీవ్,మడివి గద్దెల వడ్డెలు,సోడే శ్రీను,కీసర నాగేశ్వరరావు,కట్టం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# క్రీడా ప్రాంతాన్ని ప్రారంభించినపృద్విరాజ్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు మే 11,



క్రీడలతో యువకులలలో మానసిక దృఢత్వం మెరుగుపడుతుంది పృథ్వీరాజ్,నందన్ ప్రైడ్ కాలనీ వాసులు, రోజువారీ సాఫ్ట్‌వేర్ జీవిత ఒత్తిడిలో మానసికంగా కృంగిపోయే పరిస్థితిని ఎదుర్కొంటూ, విశ్రాంతి కోసం ప్రతి శని, ఆదివారాల్లో ఉత్సాహంగా క్రికెట్ ఆడుతుంటారు. అయితే తగిన స్థలాభావం వల్ల ఆటల నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను పృథ్వీరాజ్ కి తెలియజేసిన యువకులకు, వారు ఊహించిన దానికన్నా విశేషమైన సహాయం అందింది. స్వంత ఖర్చులతో క్రికెట్ గ్రౌండ్‌గా అభివృద్ధి చేయడం ద్వారా, పృథ్వీరాజ్ కేవలం క్రీడలకు ప్రోత్సాహం మాత్రమే కాకుండా, సమాజంపై తన బాధ్యతను కూడా చాటారు. ఈ మైదానం ప్రస్తుతం స్థానిక యువతకి కొన్ని నిబంధనల మేరకు క్రీడా వేదికగా మారింది. క్రీడలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, సమూహ చింతన, నాయకత్వం, క్రమశిక్షణ వంటి విలువలను అలవరచే మార్గం. ఇలాంటి పరిస్థితుల్లో పృథ్వీరాజ్ తీసుకున్న ముందడుగు, నిజంగా ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తోంది. ఇలాంటి మంచి మనసు కలిగిన వ్యక్తులే సమాజాన్ని ముందుకు నడిపించగలరు. పృథ్వీరాజ్ కి హృదయపూర్వక అభినందనలు.

# రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన రంగినేని తనుశ్రీ కు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



బీజేపీ నేత రంగినేని రవీందర్ చిన్న కుమార్తె తనుశ్రీ, అల్మాస్‌గూడలోని సంకల్ప్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతూ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని అంజనీమాత సేవాసమితి ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమం ఆదివారం నాడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఓబీసీ సెంట్రల్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండికారి బాలాజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.తనుశ్రీ ప్రతిభను అందరూ ప్రశంసించారు. ఆమె భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదించారు. విద్యారంగంలో ఆమె విజయాలు మరిన్ని విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షురాలు రాజపుత్ర సునీతబాయి, ఉపాధ్యక్షులు భూపని చంద్రకళ, ప్రధాన కార్యదర్శి దాసపత్రి శకుంతల, కోశాధికారి ఓబులశెట్టి హేమలత, కార్యదర్శులు సంగీతాబాయి, సంధ్యబాయి, అశ్విని, నాగరాణి, గోరక్షా ప్రముఖ్ రంగినేని రవీందర్, బట్టి జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన టీ ఎస్ ఇ ఏ పి సెట్ ఫలితాలలో బోనకల్ ప్రభుత్వ జబియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తము ప్రతిభకు కనపరచి మంచి ర్యాంకులు సాధించారు.అగ్రికల్చరల్ విభాగంలో పి. అభిరామ్ 17,208 ర్యాంకును వై సాయి రమ్య 20613 ర్యాంకును సాధించి మొదటి రెండు స్థానాలలో నిలిచారు.. ఇంజనీరింగ్ విభాగంలోవై అఖిల 29,211 ర్యాంకును ఏ మనోజ్ 29,658 ర్యాంకును సాధించి మొదటి రెండు స్థానంలో నిలిచారు. అగ్రికల్చర్ విభాగంలో మొత్తం పది మందికి 8 మంది క్వాలిఫై అయి 80% ఉత్తీర్ణత సాధించారు. అలాగే ఇంజనీరింగ్ విభాగంలో 22 మందికి 16 మంది క్వాలిఫై అయి 72% ఉత్తీర్ణత సాధించారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ తెలిపారు.మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులనుకళాశాల ప్రిన్సిపాల్ నళిని శ్రీ అద్యాపక సిబ్బంది మరియు అధ్యాపకేతర సిబ్బంది తల్లిదండ్రులు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు అబినందించారు.



# నేడు పెంజర్లలో అనంత పద్మనాభుడి కళ్యాణ మహోత్సవం

ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి పార్టీలకు అతీతంగా భక్తులందరూ స్వామివారి కళ్యాణంలో పాల్గొనాలి
మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి



శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అనంతపద్మనాభ స్వామి కళ్యాణం రేపు ఉదయం 10 గంటలకు పెంజర్లలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి హాజరుకానున్నారు. పార్టీలకు అతీతంగా భక్తులందరూ స్వామివారి కళ్యాణంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి కోరారు.

# తప్పిన ఆటో ప్రమాదం.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





కనకదుర్గ జిన్నింగ్ మిల్ ప్రాంతంలో ఆర్ అండ్ బి రోడ్డుపై ఏర్పడింది గుంత వల్ల ప్రతిరోజు ప్రమాదాలు ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి కొంతకు మరమ్మతులు నిర్వహించి ప్రమాదాలు నియంత్రించాలని ప్రయాణికులు విజ్ఞప్తి మధిర మండల పరిధిలోని మధిర ఎర్రుపాలెం ఆర్ అండ్ బి రోడ్డు లో దెందుకూరు ఫ్లైఓవర్ తరువాత కనకదుర్గ జన్నింగ్ మిల్ సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంతలతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆ ప్రాంతంలో అనేక ద్విచక్ర వాహనాలు ఆటోలు గుంతలో పడి ప్రమాదం జరుగుతున్నాయి అయినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. అసలే ఆ రోడ్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతూ ఉన్న తరుణంలో మరల రోడ్డుపై గుంతలు ఏర్పడి ఎక్కువగా ద్విచక్ర వాహనాలు ఆటో ప్రమాదాలు గురవుతున్నాయి ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి గుంతలకు మరమ్మతులు నిర్వహించి ప్రమాదాల భారీ నుండి వాహనదారులను కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.



# పెద్ద హనుమాన్ జయంతి కి ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఆలయ అధికారులు

ప్రజా గొంతుక /మల్యాల మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఈ నెల 22 వ తేదీన జరగబోయే హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాల సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆలయ ఈవో శ్రీకాంత్ రావు , సూపరిండెంట్లు సునీల్ కుమార్, హరిహర నాథ్, స్థానాచార్యులు కపిందర్, ఉప ప్రధానార్చకులు చిరంజీవి స్వామి కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు. అనంతరం శ్రీ స్వామివారి ప్రసాదం అందచేసి ఆశీర్వచనం అందించారు. తదుపరి శ్రీ హనుమాన్ జయంతి పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.



# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

శేరిలింగంపల్లి ప్రతినిధి మే 11 (ప్రజాగొంతుక) : ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఆదివారం మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని సదిగడ్డ తండా లో గల గిరిజన సంక్షేమ సంఘం భవనంలో ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర నేత్రాలయ ఆసుపత్రి వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు వైద్య శిబిరాలు దోహదపడతాయని అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరంతో పాటు గుండె సంబంధిత పరీక్షలు, రక్త పరీక్షలు, జనరల్, దంత వైద్యం, బీపీ, షుగర్,గైనకలజీ,ఆర్థో,ఈసీజీ ,ఈ ఎన్ టి , వంటి మొదలగు సేవలు ఒకే చోట ఏర్పాటు చేయడం జరిగినది అని ,పేద ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవడం చాలా అభినందనీయమని అన్నారు. మానవతా దృక్పథం తో ఉచితంగా మందులు పంపిణీ చేసి పేదల వద్దకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు, వైద్య సిబ్బంది కాలనీవాసులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 11 (ప్రజాగొంతుక) : మాదాపూర్ డివిజన్ పరిధిలోని లోని సిఆర్ ఫౌండేషన్‌లో చంద్ర రాజేశ్వరరావు పాలీ క్లినిక్ %ఁ% రోటరీ ప్రోలిఫిక్స్ దయాగ్నస్టిక్ సెంటర్, జయంతి హాస్పిటల్స్ రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సీఆర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ ,జనరల్ సెక్రటరీ ,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి , కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ పి జె చంద్ర శేఖర్ రావు ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ సి ఆర్ ఫౌండేషన్ సామాజిక సేవలను కొనియాడారు. వైద్యులు నిర్వాహకుల నిస్వార్థ సేవను ప్రశంసించారు. పేదలకు ఆరోగ్య సంరక్షణ అందించడంలో ఇటువంటి చొరవల ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఆర్ పాలీ క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ రజని, సీఆర్ పాలీ క్లినిక్ సలహాదారు మరియు (డైరెక్టర్, ఐ ఎఫ్ సి ఏ ), , డాక్టర్ బి. రంగారెడ్డి ,సీ.ఓ.ఓ విజయ లక్ష్మి, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ అధ్యక్షులు డాక్టర్ టి. సురేష్ బాబు, డాక్టర్ శరత్ చంద్ర (కార్డియాలజిస్ట్, జయంతి హాస్పిటల్స్), సి ఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కంభంపాటి అజయ్ హెమ్ ఫర్ పిక్ట్,ఎన్ ఆర్ఆర్ రీసెర్చ్ సెంటర్, మహిళా సేవా కేంద్రం సభ్యులుబీ కనెక్ట్ దయాగ్నోస్టిక్స్, మా ఎన్ ఎన్ టి హాస్పిటల్స్ మరియు హీలియోస్ నుండి వాలంటీర్లు సహా అనేక మంది ప్రముఖ వ్యక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.